నమస్తే తెలంగాణ

# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!





## ఓటేసేందుకు ఖండాలు దాటి..

కొంచెం దూరమైతేనే ఓటేసేందుకు చాలామంది బద్ధకిస్తుంటారు. ఆ మనం ఒక్కరం ఓటేయకుంటే ఏమైతుందిలే అని మిన్నకుండిపోతారు. ఓటేసేందుకు ప్రభుత్వం హాలీడే ఇచ్చినా దాన్ని వేరే కార్యక్రమాలకు కేటాయిస్తుంటారు. అలాంటిది ఇక్కడ కొందరు ఓటేసేందుకు ఏకంగా ఖండాలు దాటి స్వగ్రామాలకు వచ్చారు. తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అమెరికాలోని డెలావేర్, బోస్టన్ నుంచి పిన్నభాస్కర్, కిరణ్ తమ స్వగ్రామం వరంగల్ జిల్లా నర్సంపేటకు వచ్చి స్ఫూర్తి నింపారు.

**- ఫొటోగ్రాఫర్, వరంగల్**

## రైతుల కేసీఆర్‌ను నమ్ముకొన్నరు.. మా ఓటు కేసీఆర్‌కే

**- ఎలుగంటి సమ్మిరెడ్డి, రైతు, హసన్‌పర్తి**

హనుమకొండ : ఎన్నో ఎండ్లు గోసపడ్డ రైతులు ఇపుడు కేసీఆర్ నమ్ముకొని బతుకుతున్నారు. రైతు గోస తెలిసినోడు కాబట్టే రైతులకు అవసరమైన అన్ని సమకూర్చుతున్నాడు. నా చినప్పటి నుంచి చూస్తున్న ... రైతులు ఇప్పటిలెక్క ఎన్నడు సంతోషంగా లేరు. సగం.. సగం కరెంటుతో భూములు సక్కగా పారకపోయేది. దీంతో పంటలు కూడా పండకపోయిది. అప్పులు ఇచ్చినోళ్లు రైతులను ఇబ్బందులు పెట్టేటోళ్లు.. కొందరు రైతులైతే వర్షాలు పడితేనే ఒక పంట పండించుకొనే వారు. ఇపుడు 365 రోజులు సంవత్సరం అంతా చెరువులు నిండు కుండల్లా కళకళాడుతున్నాయి. భూమిలో నిరు కూడా పెరిగింది. బావుల్లో నీళ్లు కూడా పై పైన్నే ఉన్నాయి. కాంగ్రేస్‌ల్లు ఇచ్చినట్లుగా కాకుండా 24 కరంటు కేసీఆర్ సారు ఇస్తున్నాడు. దీంతో రైతులకు కూడా ఎపుడనుకుంటే అపుడే పోయి మోటర్లు పెట్టుకుంటున్నారు. మూడు గంటల కరెంటు చాలు అనేటోళ్లు వ్యవసాయం చేసి నోళ్లేనా.. ఎవుసం తెలిసినోటు అనే మాటలు కాదు. మూడు గంటల కరెంటుతో దొయ్య కూడా పారదు. 10హెచ్‌పీ మోటర్లు అందరు పెడితే ఈ ట్రాన్స్‌ఫార్మలు ఆగుతయా..? అయినా రైతులకు 10 హెచ్‌పీ మోటర్లు పెట్టాల్సిన అవసరం కూడా లేదు. ఇపుడున్న మోటర్లతో 24 గంటల కరెంటుతో మస్తు భూమి పారుతుంది. కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మితే మళ్ల పాత రోజులు రావడం ఖాయం. అందుకే రైతు గురించి తెలిసిన సీఎం కేసీఆర్ సార్ వెంటే మేము ఉంటాం.





## సదువు రానోని పని సున్నా..

**- బండి కిష్టయ్య, రైతు, రాయపర్తి**

రాయపర్తి : కేసీఆర్ వచ్చిన కాన్నుంచి మాకైతే ఎటువంటి ఇబ్బందులు లేవు. అంతకు ముందు పాస్ బుక్కుల్లో తప్పు పడితే మండల రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వచ్చేది. వీఆర్‌ఏలు, పట్వార్ల వద్దకు పైరవీకారులను పట్టుకుని పోయి బతిమలాడి బామాలి అడిగిన కాడికి ముట్టజెప్పి కాయితాలు సరి చేయించుకునేది. మళ్ల ఆర్నేళ్ల వరకే కథ మొదటికి వచ్చేది. బ్యాంకులకు అప్పటి పాస్ పుస్తకాలను పట్టుకుని లోన్లకని పోతే బ్యాంకోళ్లు నీ పేర భూమే లేదు పో.. అంటే.. మాకు పై పాణం పైనే పోయేది. మళ్లా కాయితాల సంచిని భుజానేసుకుని తిరుగంగ తిరుగంగ పని జేసేటోళ్లు.. ఇగ నా అసొంటి సదువు రానోడు అయితే వాని పని సున్నార్పణం అయ్యేది. కానీ గిప్పుడా పరిస్థితి లేదు. కేసీఆర్ సారు ఇచ్చిన కొత్త పాస్ బుక్కులతో ఎక్కడా తిరుకాసు అయిత లేదు.



## బాయిలకాడ నిద్ర తప్పింది

**- మంతుర్తి కొమురయ్య, రైతు, దామెర**

ఎల్కతుర్తి : ప్రస్తుతం ఎప్పుడుపడితే అప్పుడు కరంటు పెట్టుకొని పంటలు పండించుకుంటున్నం. ఇది వరకు కరంటు ఎప్పుడు వస్తదో తెలియక బాయిలకాడనే నిద్రపోయేటోళ్లం. ఒకవేళ కరంటు వచ్చినా చాలిచాలని కరంటుతో అరిగోసపడేటోళ్లం. ఒకే ట్రాన్స్‌ఫార్మర్‌పై కెపాసిటీకి మించి మోటర్లు ఉండడంతో మోటర్లు నడిచేవికావు. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయేవి. మల్ల ట్రాన్స్‌ఫార్మర్ రిపేరు చేసి తీసుకరావాలంటే రైతులంతా కలిసి పైసలు పోగు చేసుకొని అధికారులకు ఇస్తే ట్రాన్స్‌ఫార్మర్ వచ్చేది. ఇంతలో వేసిన పంటలు కూడా ఎండిపోయేవి. గత కొన్నేళ్ల నుంచి గీ బాధ అయిత తప్పింది. ట్రాన్స్‌ఫార్మర్లను పెంచి మంచి కరంటును ఇస్తున్నారు. మోటర్లు కాలుడు, ట్రాన్స్‌ఫార్మర్లు పేలుడు అయితే లేవు. పొద్దంతనే బాయికల కాడికి పోయి పంటలకు నీళ్లు పెట్టుకుంటున్నం. 10హెచ్‌పీ మోటర్లని కాంగ్రెసోళ్లు అంటున్నరు. గది రైతులకు సాధ్యం కాదు. ఇప్పుడున్నట్లే 24గంటల కరంటు ఉంటే రైతులకు సరిపోతది.

## 24 గంటల కేసీఆర్ కావాలి..

**- వేల్పుల వేణుగోపాల్, న్యూశాయంపేట**

న్యూశాయంపేట : మాది వ్యవసాయ కుటుంబం. పదేండ్ల కిందట కరెంట్ లేక ఆరిగోస పడ్డం. షిప్టుల కింద కరెంట్ వచ్చేది. తెల్లందాక పోయి మోటరు పెట్టచ్చేది. సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఎప్పుడైతే వచ్చిందో గప్పటి నుంచి 24గంటల కరెంటు వచ్చింది. కష్టాలు తీరి సుఖంగా వ్యవసాయం చేసుకుంటున్నాం. ఇప్పుడు ఈ కాంగ్రేస్ నాయకుడు రేవంత్ రెడ్డి వచ్చి రైతులకు 3గంటల కరెంటు చాలు అంటున్నారు.3గంటలకు మడి తడవదు. కాంగ్రేస్ ప్రభుత్వం వస్తే మా బతుకులు మళ్లీ మొదటికి వచ్చినట్టే. 15 ఏళ్ల నుంచి 5హెచ్‌పీ మోటర్ వాడుతున్నాం. ఇప్పుడు 10హెచ్‌పీ మోటర్లు కొనుక్కోవాలని చెబుతుండు. ఎన్ని లక్షలు ఖర్చు కావాలే. గా పైసలు వాఆళ్లు ఇస్తారా? 24గంటల కరెంటు ఇస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం రావాలి. రైతులు సల్లగుండాలంటే సీఎం కేసీఆర్ మళ్లీ రావాలి.





## కాంగ్రెస్‌ను నమ్మితే నిండా మునుగుడే..

**- భూక్య వీరూనాయక్, రైతు, భోజ్యనాయక్‌తండా**

నర్సంపేట రూరల్ : కాంగ్రెస్ మొదటి నుంచి రైతు వ్యతిరేకి. కాంగ్రెస్ రైతులను అయోమయంలో పడేస్తున్నది. కాంగ్రెస్ నేత రేవంత్‌రెడ్డి వ్యవసాయానికి 10హెచ్‌పీ మోటర్లు పెట్టాలనడం దుర్మార్గం. మూడు గంటల కరెంటుతో అర ఎకరం కూడా నీళ్లు పారవు. వ్యవసాయమ్మీద అవగాహన ఉన్న నాయకుడు మాట్లాడే మాటలు కావు అవి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ ఇస్తున్న 24గంటల ఉచిత కరెంటుతో పంటలు మంచిగ పండిస్తున్నాం. కాంగ్రెసోళ్లు ఎన్ని కుట్రలు చేసినా వారి ఝూటా మాటలను ప్రజలు ఎవరూ నమ్మరు. ఎన్నికల్లో రైతులు కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నరు.

## ధరణితో భూములకు భరోసా వచ్చింది

**- ఐలోని జైపాల్‌రెడ్డి, రైతు, గీసుగొండ మండలం**



గీసుగొండ : ధరణి వచ్చినంక భూములకు భరోసా వచ్చింది. గ్రామాల్లో భూముల గొడవలు తగ్గినాయి. ధరణిలో పట్టాదారు కాలం ఒక్కటే ఉంటది. దీంతో ఎవరి పేరున భూమి ఉంటే వారికే పచ్చ పాసుబుక్కు వస్తాంది. ఇప్పుడు గ్రామాల్లో లొల్లి తగ్గింది. కాంగ్రెస్ ఉన్నప్పుడు రోజూ ఊర్లలో భూముల గొడవలే ఉండేవి. రాత్రికి రాత్రే వీఆర్వో భూములు వేరే వారి పేర్ల రాసి, మళ్లీ మా దగ్గర డబ్బులు వసూలు చేసేటోళ్లు. కాంగ్రెస్ వస్తే మళ్లీ గ్రామంలో భూమి పంచాయితీలే అయితాయి. రేట్లు పెరిగాయి కాబట్టి హత్యలు జరిగే అవకాశం ఉంటది. ధరణి వచ్చినంక గ్రామాలు ప్రశాంతంగా ఉన్నాయి. రైతు బంధు, పంట అమ్మకం డబ్బులు నేరుగా ఖాతాలో పడుతున్నాయి. ధరణి పోతే డబ్బులు ఎట్ల ఇస్తారు? మళ్లీ దళారులు వచ్చి కమీషన్ల రాజ్యం అయిత.

## ధరణితో రైతులకు మేలు..

**- జీల చేరాలు, రైతు, గొల్లపల్లి**

నడికూడ : తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధరణితో మా భూములు చాలా భద్రంగా ఉన్నాయి. పట్టా, సర్వే నెంబర్లతో సహా మా పేరు మీద ఆన్‌లైన్ చేసిండ్లు. మా భూములు పిల్లల పేర్ల మీదకు ధరణిలోనే ఎక్కించినం. మీ సేవలో స్లాట్ బుక్ చేసుకుని, రిజిస్ట్రేషన్ పనులు తహసీల్దార్ ఆఫీసులో చేసినం. చాలా త్వరగా పట్టా పాసు పుస్తకాలు వచ్చినయ్. రైతు బంధు పడుతున్నది. కాంగ్రెస్ పాలనలో పట్వారీల చుట్టూ తిరిగేటోళ్లం. ఒకరి పేర్ల మీద ఉన్న భూములను అక్రమంగా వేరే వాళ్లకు రాసేవారు. దాంతో ఊర్లలో గొడవలు, పంచాయితీలు ఆఖరికీ పోలీసుస్టేషన్ల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండేది. ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకుని కోర్టుల వరకు వెళ్లేటోళ్లు. కోర్టు ఇంజక్షన్ ఆర్డర్లతో భూములు సాగు చేయకపోయేది. ధరణిని తీసేస్తే మళ్లా రైతులు ఇబ్బందులు పడతరు. ధరణితోనే సీఎం కేసీఆర్ సారు రైతులకు చాలా మేలు చేసిండు.



## ధరణితో ప్రజలకు ధైర్యం..

**- మురహరి రాకేశ్, రెడ్డికాలనీ**



హనుమకొండ చౌరస్తా : సీఎం కేసీఆర్ తీసుకువచ్చిన ధరణి పోర్టల్ ద్వారా ప్రజలు ఎంతో ధైర్యంగా ఉన్నారు. ఇవాళ ఒక్క గుంట కూడా పోనీ పరిస్థితి సీఎం కేసీఆర్ కల్పించాడు. ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేసి అవి మన పేరు మీదికి వచ్చేలా తయారు చేసిన కేసీఆర్‌కి అందరూ జన్మాంతం రుణపడి ఉండాలి. కాంగ్రెస్ హయాంలో భూములు ఎప్పుడు ఎవరి పేరు మీదకు మారుతాయో తెలియని పరిస్థితి. ధరణి రాకముందు భూ తగాదాలు ఎక్కువగా అయ్యేవి.. ఇప్పుడు ఎవరి పేరు వారివి ఉంటున్నాయి.